
# నిరుద్యోగి... ప్రశ్న?



* రచన: శ్రీ పి. వి. డి. ఎస్. మూర్తి. *

(గతసంచిక తరువాయి)

పరిస్థితిని పరిహాసపాత్రంగా, తలచుకున్నాడు ఆఫీసు అంతా తిరిగి ఉపాధి విషయమైఉన్న వివిధ ప్రకటనలను చూసాడు. స్వయం ఉపాధి పథకములో అప్పు తీసుకొని ఏదైనా వ్యాపారమో, లేక ఏదైనా చిన్న ట్యుటోరియల్ కాలేజియో పెడదామనుకున్నాడు దాము.

ఆలోచన రావటమే తడవుగా ఆ పథకానికి సంబంధించిన ఆఫీసరును వెళ్ళి కలుసుకున్నాడు. చర్చల అనంతరం తనకు తెలిసినది, ఆ స్కీములో డబ్బును అప్పుగా పొందాలంటే దానికి సరియైన కిమ్మత్తుగల స్థిరాస్థి ఉండా అనీ, అదీగాక కొంతమంది పెద్ద మనుషుల హామీ ఉండా అనీ తెలుసుకున్నాడు.

"ఆ మాత్రం ఆస్థిపాస్థులు, పలుకుబడి ఉంటే ఈ అప్పుకోసం ఇంతదూరం నే వెందుకొస్తాను. వీళ్ళందరి కాళ్ళు ఎందుకు పట్టుకుంటాను. అందులోనూ అర్జీ పెట్టుకున్న మొత్తం కూడా పూర్తిగా తనకు అందేలా లేదు. వచ్చిన దానిలో మామూళ్ళకే చాలావరకూ ముట్టచెప్పవలసివస్తే ఇక నాకు మిగిలేదేమిటి? ఆస్థిపాస్థులంటూ ఏపాటైనా ఉంటే ఆ ఉన్న నాలుగు రాళ్ళతోనే ఏదైనా బ్రతుకు తెరువు చూసుకోక పోయే వాడినా?" అనుకున్నాడు తనలో తనే.

నిరాశ నిస్పృహలు ఆవరించగా చివరికి "ఒంటరి వాడినే కదా, ఏ మిలటరీ సర్వీసులోకైనా పోదాము" అని అనుకొని వాటికోసం ప్రయత్నించాడు. కానీ, అందులో ఏ సర్వీసులోనికి ఎంపిక కోసం వెళ్ళినా వెళ్ళేవారు వేలమీద ఉంటే ఎంపిక అయ్యేవారి సంఖ్య వందల మీద ఉంది. ఇక తనకెక్కడ అవకాశం దొరుకుతుంది. ఈ ప్రయత్నం కూడా బెడిసికొట్టింది.

జీవితంలో అర్హతలు ఉండే జీవనోపాధిని సంపాదించుకోలేక, సంపాదించుకోవాలనే తాపత్రయంలో ఇలా ఇంకా ఎన్నో ఎదురు దెబ్బలు తిన్నాడు దాము. వికలమైన మనస్సుతో అంతులేని ఆవేదనలో కొట్టుమిట్టాడాడు.

* * *

ఒక రోజు సాయం సమయం బీచ్‌లో ఇద్దరు యువకుల సంభాషణ ఇలా సాగుతోంది.

"ఈ ప్రకటన ఎప్పుడు పడిందిరా?"

అడిగాడు మొదటి యువకుడు.

తారీఖు చెప్పాడు రెండవవాడు.

"ఎందులో పడిందిరా?" అడిగాడు మళ్ళీ మొదటివాడు. పేరు చెప్పాడు రెండవవాడు.

"అరెరే! అదొక్కటే నేను ఆరోజు మిస్ అయ్యి ఉంటాను. అందుకే నాకు ఆరోజు ఆ ప్రకటన కనబడలేదు. లేక పోతే నేను కూడా ఆ ఉద్యోగానికి దరఖాస్తు చేసి ఉండేవాడిని. అయినా నా దురదృష్టం. ఆ రోజు అన్ని పేపర్లూ చూసి అదొక్కటే చూడక పోవటమేమిటి? ఆ ప్రకటన ప్రత్యేకించి ఆ ఒక్క పేపరులోనే వేయుట మేమిటి?"

అంటూ ఆ రోజు తను చూసిన మిగిలిన అన్ని దిన పత్రికల పేర్లూ టక టక చెప్పాడు ఆ యువకుడు.

అప్పుడు రెండవ యువకుడు అందుకొని ఇలా అన్నాడు. అయినా ఫీజు మరీ ఎక్కువరా, నలభైరూపా

యలు. ఇదే క్రిందటి తడవ ఇరవై అయిదు రూపాయలే నట. ఎవరో ఒకాయన అన్నాడు. అన్నీ జత చేసి పంపే సరికి ఏభై రూపాయలు అయిపోతుంది. దానికి తోడు సంతకాలనీ, వాటికనీ అన్ని ఆఫీసుల చుట్టూ, ఆఫీసర్ల బంట్రోతుల చుట్టూ తిరిగి, తిరిగి వారి వద్ద వాళ్ళ కోరే డబ్బు ఇచ్చి కూడా నీచమైన మాటలు పడి, వాళ్ళ విసుగుదలకు గురయ్యి, కావలసిన వాటిని పూర్తి చేయాలి ఇదంతా మనకు మానసికంగానూ, శారీరకంగానూ కూడా బాధే. ఎందుకొచ్చిన పాట్లురా ఇవన్నీ"

అంతా విని మొదటి యువకుడు_

"ఏం చేస్తాంరా, తప్పుతుందా" అనేసాడు.


అలా సంభాషణసాగిస్తూ వారిద్దరూ వేరొక చోటికి వెళ్ళిపోయారు.

ఆ ప్రక్కనే ఇసుకలో పడుకొని చేతిలో ఇసుకలో, ఏదో పిచ్చిగీతలు గీస్తున్న రాము వారి సంభాషణ అంతా విన్నాడు. సముద్రంలో అల్లంత ఎత్తున లేచే అలల్లా అతనిలో ఆలోచనలు మళ్ళీ విజృంభించాయి.

"నిజమే! కడుపు నిండా తిండికి నోచుకొని విద్యార్థులు విద్యాపరంగా అన్ని అర్హతలు ఉండికూడా డబ్బు, ఇతర్రా ఆ యువకుడు వర్ణించిన బాధలన్నిటినీ తట్టుకో లేక అందునా మరీ విపరీతంగా అభ్యర్థుల నుండి వివిధ సంస్థలూ, యాజమాన్యాలూ గుంజాలనుకునే సొమ్మును చెల్లించేస్తోమతు లేక ఉన్నతమైన పదవులను, నిర్వహించటానికి, ఉద్యోగాలు చేయటానికి, ధరఖాస్తు చేసుకోవటానికే అవకాశంలేక వారిలో వారు కృంగిపోతున్నారు. పొట్టచింపితే అక్షరంముక్క లేకపోయినా ఆయా ఉద్యోగాలకు కావలసిన కనీస అర్హతలను అనేకమైన అడ్డుదారుల ద్వారా సంపాదించుకొని డబ్బు వున్న వాళ్ళు, ఇన్ఫ్లూయన్సు చేయగలిగిన వాళ్ళు ఆ పరీక్షలకు హాజరయి తమ తమ, అంగ, అర్థిక బలముల నుపయోగించి విజయం సాధించుకుంటున్నారు. ఈ పరిస్థితిలో నిజంగా పూర్తి అర్హతలున్నవాడు ఎవడూ ఆయా పదవులలోకి వెళ్ళలేకపోతున్నాడు. ఎక్కడో, ఎప్పుడో, నూటికో, కోటికో, ఒక్కడో, ఇద్దరో వెళుతున్నారు. మిగతా వాళ్ళంతా సుంఠలు, వాజమ్మలూ, దద్దమ్మలూ, మహా అయితే మిడిమిడి జ్ఞానం గలవారు ఆయా పదవుల్లో కూర్చుని కార్యకలాపాలు మొదలు పెడుతున్నారు. అలా చేస్తే ఇక దేశం ఏం బాగుపడుతుంది? ప్రగతి ఎలా జరుగుతుంది?

ఈ విధంగా కాక కేవలం డబ్బును కానీ, లేక అభ్యర్థికిగల అత్యున్నత విద్యలోని మార్కులను కానీ, ఆధారముగా తీసుకోక అభ్యర్థిని మధ్యతరగతి విద్యా

LPC (R)



ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజి డీప్ వెల్

- జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువుగా అతి ప్రెషర్ లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుంచి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.

½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

______ : వివరములకు : ______

Grams : "NAIDUBROS" Phone : Office : 24997 Works ; 22757

THE EL-P-EM INDUSTRIALS

393, Mettupalayam Road (P.B. No. 1053) COIMBATORE-641002

★

"ప్రియ"

చిత్రంలో

రాధిక – చిరంజీవి.

★



పాయినుండి విద్యలో అతని ప్రావీణ్యతను ప్రతిస్థాయిలోనికి అతని మార్కులనుబట్టి అప్పుడు ఉద్యోగానికి నిర్ణయింపబడిన పద్ధతులన్నింటినీబట్టి ఆ ఖాళీలకు ఎంపిక చేస్తే ఆయా పదవులకూ, ప్రభుత్వానికీ ఎంతో విలువ పెరుగుతుంది. సమాజం వేగంగా ముందుకు సాగిపోతుంది. ప్రగతి వేగంగా కళ్ళబడుతుంది. కానీ, అలా జరుగుతుందా ?

సముద్రంలో అల్లంత దూరాన ఎంతో ఎత్తున లేచిన అలలు విరిగిపోయి ఒడ్డుకువచ్చి మళ్ళీ లోనికి పోయి కలిసినట్లుగానే అతని ఆలోచనలన్నీ ఒక్కసారిగా చెల్లాచెదరయి పోయి మళ్ళీ మనసులో నిర్లిప్తత ఆవరించింది. ఇంతలో బాగా చీకటి పడటంతో లేచి ఇంటి దారి పట్టాడు దాము.

* * *

దిగులుగా ఇంటికి చేరిన దాము ఇంటి తలుపు దగ్గరగా వేసి వుండటంతో తలుపు తోసుకొని లోనికి వెళ్ళాడు. ఇంటిలో నీరజ లేదు.

'నీరజా, నీరజా' అని చెల్లెలిని పిలిచాడు ఇంటి చుట్టుపక్కల ఎక్కడైనా వుందేమోనని.

సమాధానం లేదు.

'సరే', అనుకొని చొక్కా విప్పి మేకుకు తగిలిస్తూ వుండగా చొక్క క్రిందవున్న పెట్టెమీద జారిపడింది. తంగి చొక్కాను తీయబోయిన దాముకు పెట్టెమీద మడతపెట్టిన కాగితం, దానిపై బరువూ కనబడ్డాయి. వెంటనే ఆ కాగితాన్ని విప్పి చూసాడు. ఉత్తరం చదువసాగాడు.

"ప్రియమైన అన్నయ్యకు,

నీ చెల్లెలు వ్రాయునది. అన్నయ్యా ఈ రోజునుండీ నేను నీకు కనపడను. ఇల్లు విడిచిపోతున్నాను. మనవీధి చివర మేడమీద వుంటున్న అబ్బాయితో కలిసి వెళుతున్నాను. ఈ పనీ నీకు బాధ కలిగించవచ్చు. ఆ అబ్బాయి నన్ను ప్రేమిస్తున్నాడనీ, నా కోసం ఏమైనా చేయటానికి సిద్ధమనీ, తను ఒక వ్యాపారస్థుని కొడుకనని నన్ను పెళ్ళిచేసుకొని నా కొక మంచి భవిష్యత్తును కల్పిస్తానని చెప్పాడు. కేవలం జీవితంమీద ఆశతోనో, భవిష్యత్తుమీద వ్యామోహంతోనో కాక నీ పరిస్థితిని చూసి ఈ నిర్ణయం తీసుకున్నాను. ఇంత చదువు చదివి కనీసం పొట్టకూటికి కూడా సంపాదించుకోలేని స్థితిలో వున్న నీకు తిరిగి తిరిగి ఇంటికి వచ్చేసరికి గుండెలమీద బరువుగా కనిపిస్తూ నీకు మనశ్శాంతిని కూడా లేకుండా చేస్తూ వుండలేక, నేనున్నంత కాలం నీకు నా పెళ్ళి విషయం ఒక పెద్ద సమస్య అని తలచి ఈ పని చేస్తున్నాను.

ఈ నా నిర్ణయం మంచో, చెడో, నాకు తెలియదు.

కాని ప్రస్తుతం మనమున్న పరిస్థితిలో ఇంతకంటే మార్గాంతరంలేక ఇదే మేలనిపించి ఇలా చేస్తున్నాను. ఈ నా నిర్ణయం నీకు బాధ కలిగిస్తే నన్ను మనస్ఫూర్తిగా క్షమిస్తావని ఆశిస్తున్నాను. ఆ దేముడు మేలుచేసి పరిస్థితులు అనుకూలించి, జీవితంలో స్థిరపడితే మళ్ళీ కలుస్తాను.

సదా నీ బాగును కోరే నీ చెల్లి,
నీరజ.'

ఉత్తరం అంతా చదివిన దాము గదిలోని దీపం, దాని చుట్టూ తిరుగుతున్న పురుగులను చూస్తూ ఆ పురుగుల రొదలాగే అనేకమైన ఆలోచనలతో మనస్సు కొట్టుమిట్టాడుతుండగా నిర్లిప్తంగా అలా చూస్తుండిపోయాడు.

'పోషించే స్తోమత లేనప్పుడు తనపై ఆధారపడివున్న వారిని ఎవరైనా, ఎప్పుడైనా, ఎవరితోనైనా సరే శాసించే హక్కుకూడా లేదు. రోజుకు కనీసం ఒక్కపూటకూడా తిండిపెట్టలేక, వయస్సులోవున్న ఆడపిల్లకు కావలసిన సగటు సౌకర్యాలను కూడా అందించలేక, వున్న ఒక్క జతనూ తడిపి తడిపి కట్టుకుంటూ ఒళ్ళు దాచుకునే పరిస్థితిలోవున్న ఒక్క ఆడపిల్ల తన చెల్లులు కాని, మరెవరోగాని మంచో, చెడో స్వయంబుద్ధితో నిర్ణయం తీసుకొనే అధికారం, అవకాశం వుంది. భవిష్యత్తులో దాని పరిణామం ఎలావున్నా ఆ అవకాశం మాత్రం వుండేమో!

ఏది ఏమైనా అంతుచిక్కని ఈ సమస్యల మయమయిన నా జీవితానికి కాలమే ఏదో ఒక పరిష్కారం చూపాలి.'

ఇలా ఆలోచనలు తన బుర్రలో దొర్లిపోతుండగా—

'నువ్వు ఎక్కడవున్నా పది కాలాలపాటు పసుపు కుంకుమలతో, పిల్లా పాపలతో, సకల సుఖసంతోషాలతో, క్షేమ లాభాలతో చల్లగా ఉండాలమ్మా' అని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాడు తోడబుట్టిన చెల్లెలిని కనుకొలుకులనుండి జాలువారుతున్న రెండు కన్నీటి బొట్లతో. జాలువారిన కన్నీటిలోనే ఆ రేయి కరిగిపోయింది.

* * *

ఆ రోజు యథాప్రకారం ఇంటినుండి బయలుదేరాడు దాము. ఊరిలోని గ్రంథాలయాలన్ని తిరిగి మిట్టమధ్యాహ్నమవుతుండగా ఇంటిదారి పట్టాడు. అంతకు ముందు మూడురోజులనుండీ భోజనం లేకపోవటంతో కడుపులో పేగులు మెలితిరిగి పోతున్నాయి. అడుగులు తడబడుతున్నాయి. ఇంతలో ఒక బిచ్చగాడు తనవద్దకు వచ్చి బిచ్చమడిగి నిరాశగా వెళ్ళిపోయాడు.

'నా కంటే నువ్వే అదృష్టవంతుడవి. ఇప్పుడు నీ వద్దే ఎక్కువ డబ్బువుంది. సాధారణంగా నీకు ఏ పూటా పూర్తిగా పస్తువుండవలసిన అవసరం వుండదు. రోజూ నీ వ్యాపకం నీకు వుంటుంది. నాకు వ్యాపకమూ లేదు, సంపాదనా లేదు, ఈ పస్తులూ తప్పవు' అనుకున్నాడు తను.

అంతకు ముందెప్పుడో తను ఏదో పేపరులో చూసినట్టు గుర్తు. ఒక మహానగరంలో బిచ్చగాళ్ళ బెడదను వదిలించుకొని, దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి చేయాలనుకొని ప్రభుత్వంవారు ఆ పరిసర ప్రాంతపు బిచ్చగాళ్ళందరికీ పని కల్పించారు. పనికి తగ్గ కూలికూడా యిస్తుండేవారు. కాని, ఒకటి రెండు రోజులు పనిచేసిన తరువాత ఆ బిచ్చగాళ్ళు పనిచేయమని మొండికేసి పని మానివేశారు. అధికారులు కారణమేమిటని ప్రశ్నించగా వారిచ్చిన సమాధానం—

ఎల్లప్పుడూ...
"ఎమరాల్డ్" బనియన్లనే ఉపయోగించండి!




26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602
Regd. No. 300188

‘ఆడుతూ, పాడుతూ మా యిష్టమొచ్చినట్టు, ఇష్టమొచ్చినచోట తిరుగుతూ స్వతంత్రముగా ఆడుకొని ప్రొద్దుటనుండి సాయంత్రంలోగా సంపాదించుకొనే సొమ్ములో సగంకూడా మీరిచ్చే కూలిగా మాకు కిట్టటంలేదు. పైగా పైవాడి చెప్పుచేతుల్లో వుంటూ వారి ఆజ్ఞను శిరసావహిస్తూ వారికి లొంగివుంటూ మాకు నియమింపబడ్డ పనేకాక, వారికి సేవలు కూడా చేస్తూ ఎండల్లో, వానల్లోకూడా ఆరోగ్యం ఎలావున్నా రోజూ నియమించిన కాలమంతా పూర్తి భయం భయంగా ఒకరికి లోబడి ఒకేచోట పనిచేయాలి. ఇంతా చేసినా వచ్చే కూలి పూర్తిగా కడుపునిండా తిండికే సరిపోదు. అదే మా వృత్తి మేము చేసుకుంటే ఎవరికీ లొంగవసరం లేకుండా మాకు ఆరోగ్యం బాగున్నప్పుడే మాకు యిష్టం వచ్చినంతసేపు మా పనిలో మేము తిరుగుతాము. ఎక్కువగా కష్టపడకపోయినా మంచి సంపాదనా, తిండి, బట్ట, ఇతర నిత్యావసరాలన్నీ పోగా మాకు ప్రతినెల కాస్తో కూస్తో మిగులు వుంటుంది. ఈ సౌకర్యం మీరిచ్చే పనిలో మాకులేదు. అందుచేత మేము ఈ పని చేయం. యథాప్రకారం మా వృత్తే మేము కొనసాగిస్తాం’ అని.

‘నిజమేనేమో! మరి తను ఇంత చదువుకొని ఎందుకూ కొరగాకుండా పోయాడు. అదే వారైతే ఆ వృత్తిలో వారికి కఠిన అర్హతలులేవు. వయోపరిమితిలేదు. అన్ని రకాలుగా స్వేచ్ఛ. అందుచేత వారిపనే బాగుంది’ అని అనుకున్నాడు.

ఇల్లు దగ్గరవుతుండగా నాలుక పిడచ గట్టుకుపోవటంతో అడుగులు వడివడిగా వేస్తున్నాడు. ఇంతలో ఎదురయిన ఒక హోటలునుండి ఒక పనివాడు బక్కెట్టుతో ఎంగిలాకులు తీసుకొచ్చి పారబోసాడు. అలా వాడు పోసాడో, లేదో ఆ ఆకులపై ఈగలకంటే ముందుగా కాట్లకుక్కల్లా పడ్డారు పది మంది. వారిలో చిన్నా, పెద్దా, ఆడ, మగ, అందరూ వున్నారు. వారిలో ఎవరికి దొరికినవి వారు పట్టుకుపోయి వాటిలో మిగిలిన మెతుకులు వగైరా తిని, కొంతలో కొంత తమ ఆకలి తీర్చుకోవాలని వారి ఆశ కాని, అక్కడకూడా బలమున్నవాడిదే రాజ్యం. నోరున్నవాడికే ఫలితం.

ఆ దృశ్యం చూడటంతో దాముకు మరింత బాధార్తమయింది. జ్ఞాన, ధర్మాలకీ, దాతృత్వానికీ పుట్టిల్లు, పెట్టింది పేరు అయిన ఈ భారతదేశంలో భరతమాత బిడ్డల పరిస్థితి ఎంతటి నికృష్టపు పరిస్థితికి దిగజారిపోయింది. అందులో అన్నపూర్ణ అని దిశ దిశలాదే పేరుపడ్డ ఆంధ్రదేశపు పరిస్థితి ఎంత హీనంగా మారింది. అన్నపూర్ణయే ఆకలి దేవతగా మారింది. ఏమూల చూసినా దారిద్ర్యం నిలయతాండవం చేస్తుంది. కారణాలు ఏవైనా, ఎన్నున్నా ప్రస్తుత దేశపు కాలమాన పరిణామం మాత్రం యిది.

తలచుకుంటుంటే ప్రస్తుతం తన పరిస్థితి కూడా ఇలాగే వుంది. కాకపోతే వారి బాధలను తీర్చుకోవటానికి వారు ఎంతకైనా దిగజారుతారు. వారి అవసరం తీర్చుకుంటారు. కాని, తను మాత్రం అలా చేయలేడు. ఏవో అర్థంలేని ఆశలు, ఆశయాలు, బంధాలు, అనుబంధాల మధ్య కొట్టుమిట్టాడుతూ పరువు, ప్రతిష్ఠల మధ్యలో బ్రతకలేక, చావలేక మధ్యస్థంగా బాధపడటం తనే కాదు, ఇలా ఎంతమందో ఈ దేశంలో.

ఇలా ఆలోచిస్తూనే ఇంటికి చేరుకున్నాడు దాము. చేరిందే తడవుగా కడుపు చల్లన చేసుకున్నాడు నీళ్ళతో ‘ఇలా ఎన్నాళ్ళో’ అనుకుంటూ.

(సశేషం)


కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం 1938.

విడి ప్రతి ... 50 పైసలు

సంవత్సర చందా ... రూ. 9-00

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారలుగా చేరండి.

అన్ని హిగ్గిన్ బాథమ్స బుక్ స్టాల్సులో దొరుకును.

♦ కథాంజలి ♦

నెం. 10, మురుగేశ మొదలి వీధి,

మదరాసు - 600 001.